నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జగిత్యాల

బుధవారం 18 అక్టోబర్ 2023
WEDNESDAY , OCTOBER 18, 2023

JAGTIAL





సిరిసిల్ల: సభలో నినదిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్

# మనమే గెలుస్తాం

## ఇది చే(నే)తల ప్రభుత్వం

సిరిసిల్ల జిల్లాలో అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నది. ఎర్రటి ఎండల్లో ఏప్రిల్ నెలలో అప్పర్ మానేరు మత్తడి దుంకుతున్నదంటే దానికి కారణం ముఖ్యమంత్రి కేసీఆరే. కాళేశ్వరం జలాలతో మల్లన్న సాగర్ నింపి, అక్కడి నుంచి కాలువల ద్వారా మన బీళ్లకు వస్తున్నాయంటే అది ఆయన ఘనతే. నెర్రెలు బారిన ఈ నేలలో దశాబ్దాల తర్వాత ఈరోజు మొట్ట మొదటిసారి పుష్కలంగా నీళ్లను చూస్తున్నం. ఒక సిరిశాలగా పేరుగాంచిన సిరిసిల్ల ఉమ్మడి పాలనలో మా నేతన్నల ఆత్మహత్యలతో ఉరిశాలగా మారింది. కానీ, ఎప్పుడైతే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారో.. ఆనాడే సిరిసిల్ల నేతన్నల జీవితాలు మారినయ్. బతుకులు మారినయ్. ఇది చేతల ప్రభుత్వం.. చేనేతల ప్రభుత్వం, కేసీఆర్ ప్రభుత్వం. రాబోయే రోజుల్లో మా ఆడబిడ్డల ఆదరాభిమానాలతో, మా అన్నదమ్ముళ్ల ఆశీర్వాదాలతో తప్పకుండా గులాబీ జెండా ఎగురవేస్తాం.

**- సిరిసిల్ల ప్రజా ఆశీర్వద సభలో మంత్రి కేటీఆర్**

2లో..





సిరిసిల్ల: ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం, విజయ సంకేతం చూపుతున్న సీఎం కేసీఆర్

మళ్లీ మనమే గెలుస్తున్నామని, మీ ఆశీస్సులతో తప్పకుండా విజయం సాధిస్తామని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. చేనేత కార్మికులు ఈ రోజు చల్లగా బతికేటట్లు చేసిన మంత్రి కేటీఆర్‌ను మరోసారి మంచి మెజార్టీతో దీవించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు ఆగం జేసేవాళ్లు.. అబద్ధాలు చెప్పేవాళ్లు మీ ముందుకు వస్తున్నారని, వాళ్ల మాటలు విని మోసపోవద్దని సూచించారు. ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా గోసపడే ప్రమాదమున్నదని హెచ్చరించారు. మంగళవారం సిరిసిల్లలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరై, దాదాపు 20 నిమిషాలపాటు ఉత్తేజపూరితంగా ప్రసంగించారు. సమైక్య రాష్ట్రంలో కరువు పరిస్థితులు, నేతన్నల ఆత్మహత్యలను ప్రస్తావించారు. ఆనాడు ఎండిపోయిన ఎగువమానేరు, చుక్కనీరులేని మానేరును గుర్తు చేస్తూనే.. ప్రస్తుతం సజీవ జలధారగా మారడంపై సంతోషం వ్యక్తం చేశారు. నాటి కాంగ్రెస్ పాలనను ఎండగడుతూనే.. మళ్లీ కష్టాలు కొని తెచ్చుకుందామా..? అంటూ ప్రశ్నించారు. స్వరాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూనే.. మంత్రి కేటీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. మీ నాయకుడికి మంచి భవిష్యత్ ఉందంటూ ఆశీర్వదించారు. సిరిసిల్ల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నాటికి నేటికీ ఎలా మారిందో ఒక్కసారి పోల్చి చూడాలని ప్రజలకు సూచించారు.

**- కరీంనగర్, అక్టోబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

## మీ ఆశీస్సులతో తప్పకుండా విజయం సాధిస్తాం

- నేను, ప్రభుత్వం మీ వెంట ఉన్నం
- సిరిసిల్ల అభివృద్ధికి నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది
- ఈ ప్రాంతంతో విడదీయలేని బంధం నాది
- సమైక్య పాలనలో ఎగువమానేరు దుమ్ములేచింది
- నేడు మానేరు సజీవ జలధారగా మారింది
- మండుటెండల్లో మత్తడి దుంకుతుంటే సంతోషంగా ఉన్నది
- ఆనాడు నేతన్నల ఆత్మహత్యలను చూసి చలించిపోయా
- ఈనాడు మీ దగ్గర మంచి నాయకుడున్నడు
- మీ మంత్రి కష్టపడి పనిచేస్తున్నడు
- కార్మికుల కన్నీళ్లు తుడిచేందుకే బతుకమ్మ చీరెలు
- ఎన్నికల వేళ మళ్లీ మోసగాళ్లు వస్తున్నరు
- వాళ్ల మాటలు విని ఆగం కావద్దు
- సిరిసిల్ల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

# జగిత్యాల పూలవనం

- జాగృతి ఆధ్వర్యంలో కనులపండువగా బతుకమ్మ వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- వేలాదిగా తరలివచ్చిన మహిళలు
- జంబిగద్దె నుంచి మినీస్టేడియం దాకా శోభాయాత్ర
- ఆడిపాడిన మహిళలు

8లో..

జగిత్యాల మినీస్టేడియంలో బతుకమ్మ ఆడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత





బతుకమ్మ పేరుస్తున్న ఎమ్మెల్సీ కవిత

## సంస్కృతిని కొనసాగిద్దాం

- తెలంగాణ పండుగలను సగర్వంగా చాటిచెబుదాం
- కేసీఆర్ సీఎం అయిన తర్వాతనే పల్లెలు జలకళ ను సంతరించుకున్నాయి
- అమ్మవారి దయతో తెలంగాణ ఎప్పుడూ సుభిక్షంగా ఉండాలి
- భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- జగిత్యాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

6లో..